ADFACTORS PR
Knowledge-driven communications

| | | | |
|---|---|---|---|
| Published Date: | 2 Aug 2018 | Publication: | Eenadu (Telugu) |
| Edition: | Hyderabad | Page No: | 8 |
| MAV/CCM: | 25416/3.53 | Circulation: | 422010 |

# టీసీఎస్ విజేతలు వీరే




విజేతలకు బహుమతులు అందజేస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి

**నారాయణగూడ:** టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ఆధ్వర్యంలో బుధవారం కింగ్‌కోఠిలోని భారతీయ విద్యాభవన్‌లో అంతర్ పాఠశాల 'టీసీఎస్ ఐటీ విజ్' పేరిట క్విజ్ పోటీని నిర్వహించారు. నగరంలోని వివిధ పాఠశాలల్లోని 8, 12వ తరగతి విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ఆవిష్కరించే ప్రయత్నం చేశారు. ఈ పోటీల్లో అగ్రస్థానంలో ఆరు బృందాలు ప్రాంతీయ స్థాయి చివరి మజిలీ (ఫైనల్స్) పోటీలకు అర్హత సాధించాయి. దిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు వత్సల్ గార్గ్, జాయ్‌దిప్ కె.భట్టాచార్యలు విజేతలుగా నిలిచారు. వీరికి రూ.60 వేల విలువగల గిఫ్ట్ ఓచర్, జ్ఞాపికను, రన్నరప్‌గా నిలిచిన కె.ధనుష్, యు.లక్ష్యసిద్ధిలకు రూ.40 వేల విలువగల గిఫ్ట్ ఓచర్, జ్ఞాపికను అందజేశారు. ముఖ్యఅతిథి ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి విజేతలను అభినందించారు.

1/1

Back To Index